

కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
సోమవారం 13, మే 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# నేడే పోలింగ్..



- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తి
- పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది
- ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ వీపీ గౌతమ్

ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్

లోకసభ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఖమ్మం, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా మిగతా 2లో..



## అమెరికాలో జలపాతంలో మునిగి ఇద్దరు తెలుగు విద్యార్థుల మృతి



**ఖమ్మం ప్రత్యేక ప్రతినిధి, కెరటం న్యూస్:** ఉన్నత విద్యాభ్యాసానికి అమెరికా వెళ్లిన ఇద్దరు తెలుగు విద్యార్థులు పట్టా అందుకున్న కొద్ది రోజులకే మృత్యువాత పడిన విషాదకర ఘటనఅమెరికాలో జలపాతంలో మునిగి ఇద్దరు తెలుగు విద్యార్థుల మృతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇద్దరూ ఆరిజోనాలోని ప్రసిద్ధ ఫాజిల్ క్రీక్ జలపాతంలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు ఆరిజోనా విశ్వవిద్యాలయం నుంచి ఎంఎస్ పట్టా పొందిన లక్కిరెడ్డి రాకేశ్‌రెడ్డి (23), రోహిత్ మణికంఠ రేపాల (25) సహా 16 మంది స్నేహితులు చదువు విజయవంతంగా పూర్తిచేసిన సందర్భంగా ఈ నెల 8న జలపాతం వద్దకు వెళ్లారు. ఆ సమయంలో రాకేశ్, రోహిత్‌లు ప్రమాదవశాత్తూ ఒక్కసారిగా జలపాతంలో మునిగిపోయారు. గమనించిన స్నేహితులు స్థానిక మిగతా 2లో..

## 2500 మంది పోలీసులతో పటిష్టమైన
# బందోబస్తు ఏర్పాటు

- ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్




**కొత్తగూడెం, కెరటం న్యూస్ ప్రతినిధి:** రేపు పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా భద్రతాపరమైన అన్ని రకాల చర్యలను పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ వెల్లడించారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 2500 మంది పోలీసులతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు.రేపు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని మిగతా 2లో..

# నేడే పోలింగ్..



(మొదటిపేజీ తరువాయి..)

పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు, రిజర్వు పోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూ.చా. తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందజేసే కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో సజావుగా పోలింగ్ జరిగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేసామని అన్నారు. ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, ఖమ్మం జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటలకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఉన్న 1896 పోలింగ్ కేంద్రాల వద్ద మే -13న ఖమ్మం పార్లమెంటు స్థానానికి పోలింగ్ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని, వేసవి దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రజలకు అవసరమైన చల్లని నీరు, క్యూలైన్ల వద్ద టెంట్, ఇతర సౌకర్యాలు కల్పించామని అన్నారు. జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. ఓటర్లందరూ తప్పనిసరిగా మే 13న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. జిల్లాలో ఎవరైనా ప్రలోభాలకు గురి చేయటం, ఉల్లంఘన లు దృష్టికి వస్తే సి%-%విజిల్ యాప్‌కు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, సహాయ రిటర్నింగ్ అధికారులు ఆదర్శ్ సురభి, ఎం. రాజేశ్వరి, అధికారులు, తదితరులు ఉన్నారు.

# అమెరికాలో జలపాతంలో మునిగి ఇద్దరు తెలుగు విద్యార్థుల మృతి

(మొదటిపేజీ తరువాయి..)

పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు రాత్రి వరకు గాలింపు చర్యలు చేపట్టినా ఆచూకి దొరకలేదు. మరుసటి రోజు గజ ఈతగాళ్లతో వెతికించగా సుమారు 25 అడుగుల లోతులో ఇద్దరి మృతదేహాలను గుర్తించారు. వీరిలో రాకేశ్‌రెడ్డి.. ఖమ్మం నగరానికి చెందిన మాంటిస్సోరి, తెలంగాణ నారాయణ పాఠశాలల అధినేతల్లో ఒకరైన లక్కిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పద్మ దంపతుల ఏకైక కుమారుడు. కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ పూర్తిచేసి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. గత వారం ఆరిజోనా విశ్వవిద్యాలయం నుంచి ఎంఎస్ పట్టా పొందాడు. కుమారుడు పట్టా తీసుకుంటున్న ఆనందాన్ని పంచుకునేందుకు తల్లిదండ్రులు కూడా అమెరికా వెళ్లారు. కుమారుడితో సంతోషం పంచుకునేందుకు వెళ్లిన తల్లిదండ్రులు ఇప్పుడు అతని మృతదేహాన్ని తీసుకుని ఇంటికి రావాల్సిన హృదయవిదారక పరిస్థితి ఏర్పడింది. ఒకటి రెండు రోజుల్లో మృతదేహాన్ని ఖమ్మం రప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. రాకేశ్‌రెడ్డి చిన్ననాటి నుంచే చదువుల్లో చురుగ్గా ఉండేవాడని, క్రీడల్లో సైతం రాణించేవాడని బంధువులు తెలిపారు. బీటెక్ పూర్తిచేసిన అనంతరం ఓ ప్రముఖ కంపెనీలో మంచి ఉద్యోగం వచ్చినా చేరకుండా ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడన్నారు. రాకేశ్‌రెడ్డితో గడిపిన రోజులను గుర్తుకు తెచ్చుకుని స్థానికులు కన్నీటి పర్యంతమవుతున్నారు. కాగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో ఎంఎస్ చేసిన రోహిత్ వివరాలు తెలియాల్సి ఉంది.

## 2500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు

(మొదటిపేజీ తరువాయి..)

971 పోలింగ్ కేంద్రాలలో జరగబోయే ఓటింగ్లో ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, మంటను ప్రేరేపించే వస్తువులకు అనుమతి లేదని, ప్రజలంతా ఇట్టి విషయాన్ని గమనించాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ ను ఖచ్చితంగా అమలయ్యే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలియజేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాలలో గానీ, పరిసర ప్రాంతాల్లో గానీ ఓటర్లను ప్రలోభ పెట్టె వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు,మద్యం మరియు ఇతరత్రా వస్తువులను ఎవరైనా పంపిణీ చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి గానీ, సీ-విజిల్ యాప్ ద్వారా గానీ ఫిర్యాదు చేసి సమాచారం అందజేయాలని కోరారు.పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల దూరంలో ఎవరూ ఉండరాదని,ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసులు చేపట్టే చర్యలను అతిక్రమిస్తే అట్టి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కావున ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే పోలింగ్ ప్రక్రియకు ప్రతి ఒక్కరూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మదర్స్ డే వేడుకలు, అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలు

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నర్సుల దినోత్సవ వేడుకలు అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ కాలిన గాయాలతో దవాఖానలకు వచ్చే బాధితులైనా, రోడ్డు ప్రమాద క్షతగాత్రులైనా, పురిటినొప్పులతో వచ్చే గర్భిణులైనా మరింకెవరైనా తోబుట్టువుల్లా మొదట పలుకరించేది వాళ్లే నర్సులన్నారు. రోగులే దైవంగా సేవలందిస్తూ వైద్య రంగానికే వన్నె తెస్తూ ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నర్సెస్ ఆధ్వర్యంలో ఉత్తమ ఆరోగ్య సంరక్షణ సేవలు అందించడంలో నర్సులు పాత్ర, ప్రాముఖ్యతను నొక్కి చెప్పడానికి ఏటా మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకుంటామని స్విమ్మర్స్ సభ్యులు ఊటుకూరు భాస్కరరావు, పద్మజ అన్నారు.

**మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోమదర్స్ డే వేడుకలు.**

ప్రభుత్వ దావకానకు వచ్చిన తల్లికి మాతృ





దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ గౌరవ సభ్యులు పలువురు మాట్లాడుతూ ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే అని అమ్మ అంటేనే ప్రేమ, అమ్మ అంటేనే త్యాగం, అమ్మ అంటేనే దయ, అమ్మ అంటేనే నిలువెత్తు మంచితనం అమ్మ అంటేనే మనల్ని కంటికి రెప్పలా కాపాడుకునే సైనికురాలని అలాంటి అమ్మకు మనం ఏమిచ్చి రుణం తీర్చుకోగలం. ఆమె కడుపులో పుట్టినందుకు తనకు మంచి పేరు తీసుకువచ్చేలా బతకడం తప్ప మనం ఏమి చేయగలం. ఏం చేసినా అమ్మ మనపై చూపిన ప్రేమకు సరితూగలేం. అందుకే అమ్మ అంటే దైవం కంటే ఎక్కువ. కనిపించే స్త్రీ శక్తి అమ్మ మనకు ఎప్పుడూ గుర్తుండిపోయే తియ్యని జ్ఞాపకం అమ్మ. ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకూ అమ్మ గురించి ఎన్నోసార్లు ఆలోచిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపోతుల ప్రసాదరావు, జింకల కోటేశ్వరరావు, రంగశెట్టి శ్రీనివాస రావు, ఆదూరి అబ్రహం, ఊటుకూరు భాస్కరరావు, మైనేడి పూర్ణచంద్రరావు, గండూరి రాంబాబు, భూక్య హనుమ, యలమద్ది రాము, బజాజ్ సాంబిరెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, సుకూర్, మేకల ఉపేంద్ర, చిదిరాల సత్యనారాయణ, అబ్దుల్ హనీఫ్, రెహమాన్, కూరపాటి శ్రీను, దాచేపల్లి రాము పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజును సత్కరించిన పవర్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను పవర్‌వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఖమ్మం బురహాన్ పురంలోని క్యాంప్ కార్యాలయంలో ఎంపీ రవిచంద్రను అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ఖమ్మం జిల్లా కార్యదర్శి మనోజ్ కుమార్, సభ్యులు రాపర్తి రాజా, బోయిన కార్తీక్, బాలు నాయుడు, నగీనా తదితరులు ఆదివారం కలిసి శాలువాలతో సన్మానించారు. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం ఎదురుగా ఉన్న "క్లాసిక్ జిమ్"పక్షాన కలిసిన వీరిలో బాలు నాయుడు "మిస్టర్ ఇండియా" తెలంగాణ ఐ పోటీలలో వెండి పతక విజేత, బోయిన కార్తీక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో "ది బెస్ట్ లిఫ్టర్"గా ప్రశంసలందుకున్నారు, నగీనా"స్ట్రాంగ్ ఉమెన్"టైటిల్ గెల్చుకున్నారు. రాపర్తి రాజా ఆధ్వర్యంలో జూన్ 2వతేదీన ఖమ్మం లోని టీఎన్జీవో భవన్ ప్రాంగణంలో జరిగే పవర్ వెయిట్ లిఫ్టింగ్, బెంచ్ ప్రెస్ పోటీలకు ఎంపీ వద్దిరాజును ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా వారు కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు.

# కలయిక వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా మదర్స్ డే వేడుకలు





**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర కలయిక వాకర్స్ ఆధ్వర్యంలో ఘనంగా మదర్స్ డే వేడుకలు. క్లబ్ అధ్యక్షులు ఇరుకుల బాల కోటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు వేమూరి సునీల్ కుమార్, ప్రధాన కార్యదర్శి పరంకుశం శ్రీనివాసరావు, ట్రెజరరీ కాజా శ్రీనివాసరావు మరియు క్లబ్ సభ్యులు మాట్లాడుతూ కన్నతల్లి ని ప్రతి ఒక్కరు ప్రేమగా చూసుకోవాలని, తల్లి ప్రేమ మరవలేనిదని, అమ్మ ఎప్పుడు తన బిడ్డల గురించి ఆలోచిస్తుంది తప్ప తన గురించి ఆలోచించదు, అమ్మ చేసే ప్రతి పని మన ఆనందం కోసమే, మన ఆనందంలో తన ఆనందాన్ని చూసుకుంటుంది అని అలాగే, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు సేవచేయటం ఎంతో అదృష్టం అని, తల్లిదండ్రులంటే దేవుళ్లు అని చాలా చక్కగా వివరించారు. క్యాలెండర్ ఈవెంట్స్ హెడ్ ఇరుకుళ్ళ సురేష్ ద్వారా తీసి అరుగురు సభ్యులకు వాటర్ బాటిల్స్ బహుమతులుగా ఇచ్చారు.

వాకర్స్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో సభ్యులందరికీ వారి అమ్మతో కలసి దిగిన ఫోటో ఫ్రేమ్స్ గిఫ్ట్ గా అందజేశారు.

# సిరిపురం పెట్రోల్ బంక్‌లో చోరీ

- చోరీపై రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** మధిర మండలంలోని సిరిపురం గ్రామంలో గల పెట్రోల్ బంక్ నందు 10వ తేదీ రాత్రి సుమారుగా ఒకటి 20 నిమిషాల సమయంలో సిరిపురం గ్రామంలో హెచ్ పి పెట్రోల్ బంకులోని దొంగతనం జరిగినట్లు బంక్ యాజమాన్యం తెలియజేశారు. దొంగతనానికి వచ్చిన వ్యక్తికి ఏమి దొరకక అక్కడ చార్జింగ్ పెట్టి ఉన్న సెల్ ఫోన్ దొంగిలించినట్లు సిసి ఫుటేజ్ లో నమోదయిందని పెట్రోల్ బంక్ యాజమాన్యం తెలియజేశారు. ఈ చోరీ విషయంలో మధిర రూరల్ పోలీస్ స్టేషన్లో బంకు యాజమాన్యం ఫిర్యాదు చేశారు.

# త్యాగం సుధాకర్ రెడ్డి దశ దిన కర్మకు హాజరై నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** వంగ వీడు గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు త్యాగం సుధాకర్ రెడ్డి దశ దిన ఖర్మ కు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు. త్యాగం సుధాకర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ కార్యకర్తగా పార్టీ కార్యక్రమాలలో చాలా చురుగ్గా పాల్గొనే సుధాకర్ రెడ్డి లేకపోవడం కాంగ్రెస్ పార్టీకి, యూత్ కాంగ్రెస్ కి తీరని నష్టమని మదిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ అన్నారు. ఒక మంచి వ్యక్తిని కోల్పోవటం పట్ల విచారం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు



ఐలూరి సత్యనారాయణరెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర్ రెడ్డి, ఐలూరి జనార్దన్ రెడ్డి, ఓబుల కృష్ణారెడ్డి, ఓబుల లక్ష్మారెడ్డి, భూక్య రాంబాబు, దర్శి కృష్ణ ,దర్శి కిరణ్, చెరుకూరి సురేష్ ,దర్శి తిరుపతిరావు తదితరులు పాల్గొని నివాళు లర్పించారు

# వైరా నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ఎన్నిక

**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఆదివారం వైరాలో జరిగిన ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సమావేశంలో అధ్యక్షులుగా చింతల వసంతరావు (సాక్షి టీవీ), ప్రధాన కార్యదర్శిగా సత్తెనపల్లి లక్ష్మణాచారి (స్వతంత్ర టీవీ), ఉపాధ్యక్షులుగా యస్ కె రఫీ (హెచ్ఎంటీవీ), సహాయ కార్యదర్శులుగా మఠం దినేష్ (బిగ్ టీవీ), గొర్ల



ప్రశాంత్ (6టీవీ) , గౌరవ సలహాదారునిగా మామిళ్ళపల్లి విజయ్ (టీవీ5) ,కోశాధికారిగా రేచర్ల నాగరాజు (ఏ ఎన్ ఎన్ టీవీ) , కార్యవర్గ సభ్యులుగా భూక్య శ్రీనివాసరావు, సురేష్ కుమార్(వి 6), సాదం సాయి లిఖిత్ (10టీవీ), ధర్మపురి రవితేజ, ఆత్మకూరి శేషగిరిరావు ( రాజ్ న్యూస్), నోముల తిరుమలరావు (జర్నలిస్టు టీవీ), నెమలికొండ గోవిందా చారి (ప్రైమ్9), గొల్లమందల బాబు (భారత్ టుడే), మాచర్ల యోగానంద్ (స్నేహ టీవీ), పమ్మి రాజు (పబ్లిక్ టీవీ),తదితరులు ఉన్నారు.

# కనీసం స్మశానవాటికైనా కాపాడలేరా?

- మంత్రులకు జిల్లా అధికారులకు సలాం ప్రశ్న





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం నడిబొడ్డులో ఉన్న కాలోడ్ లో ఉన్న సౌందేషాహిద్ దర్గాహ్ స్మశానవాటిక మూతవల్లితో కలిసి బడాబాబులు దర్జాగా కబ్జా చేస్తున్న అధికారులు ప్రజా ప్రతినిధులు నిమ్మకునీరు ఎత్తినట్టు ఎవరిస్తున్నరని తాంజమ్-ఇన్సాఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు ఈ రోజు ఇన్సాఫ్ సమావేశం ఎండీ రెహమాన్ అధ్యక్షణ జరిగింది. సలాం మాట్లాడుతూ అధికారులంతా కూడా ఎన్నికల హడావిడిలో ఉంటే అవకాశంగా తీసుకున్న కొంతమంది స్మశానవాటికను కబ్జా చేసి గోడలు



నిర్మిస్తున్నారు. సెర్వే నెంబర్ 86,87,88,89,90. సర్వే నెంబర్లు 11ఎక్రాల భూముల్ని కబ్జా చేసిన వారు కనీసం స్మశాన వాటికైనా వదిలిపెట్టలేదు. సుమారు వెయ్యి గజం స్థలము కబ్జా అయితుంది గతంలో అనేక సార్లు అధికారులు దృష్టిలో తీసుకెళ్లిన ఫలితం లేదు. స్థానికంగా ఉన్న వారు ఒక పథకం ప్రకారంగా ముస్లిం మైనార్టీలు స్మశానవాటిక లేకుండా చేయటం లక్ష్యంగా పెట్టుకున్నారు. సమాధిలు కనబడ్తున్నాయాని అందుకే గోడ నిర్మిస్తున్నామని చెప్తున్నారు. కబ్జా చేసి స్మశానం మీద ఇల్లు కట్టుకునుప్పుడు లేని సమాధులు ఇప్పుడు కానబడుతున్నయ్య అని సలాం ప్రశ్నించారు. గతంలో దొంగ సాటితో చేసి కబ్జాలు ఇప్పుడు బడా బాబులు ధైర్యంగా కబ్జా చేయటం అనుమానులకు తావిస్తుంది. తక్షణమే జిల్లా మంత్రులు అధికారులు మున్సిపల్ అధికారులు వాక్ఫ బోర్డు ఇన్స్పెక్టర్ చెర్యలు తీసుకోవాలని లేకపోతే పరిణామాలు వేరే ఉంటాయి అని సలాం హేచ్చరించారు. ఈ సమావేశంలో ఎండీ రెహమాన్, %ంఎ% చానా, అహ్మద్ షరీఫ్, ముజేమ్మిల్, %ంఎ% రెహమాన్, ఖాసీం పాషా తదితరులు పాల్గున్నారు.

# లౌకికవాద పరిరక్షణకు కాంగ్రెస్ను గెలిపించండి




- సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** లౌకికవాద పరిరక్షణకు సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కోరారు. ఆదివారం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పోటు ప్రసాద్ మాట్లాడుతూ 18వ పార్లమెంటుకు జరుగుతున్న ఎన్నికలు అత్యంత కీలకమైనవని దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలుగా చెప్పుకోవచ్చు నన్నారు. దేశాన్ని మతం పేర, కులం పేర విభజించాలనుకునే బిజెపి మరో పక్క లౌకికవాద ప్రజాస్వామ్య పరిరక్ష ణకు కట్టుబడిన ఇండియా కూటమి బరిలో ఉన్నాయని ప్రజలు ఆలోచించి ఈ దేశంలో ప్రజాస్వామ్యం పరిడవిల్లా లంటే లౌకికవాదం మనుగడ కొనసా గాలంటే ఇండియా కూటమి అభ్యర్థుల కు ఓట్లు వేయాలన్నారు. ఖమ్మం పార్లమెంటు పరిధిలో సిపిఐ బలపరు స్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. నగర కార్యదర్శి ఎస్కే జానిమియా అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు. తాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ రాజేష్‌కు ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్సీ తాతా మధు పరామర్శ





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అనుచరుడు, సమీప బంధువు, యువ నేత పాల్వంచ రాజేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలిసిన వెంటనే ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుతో కలిసి ఆదివారం మధ్యాహ్నం ఆయన చికిత్స పొందుతున్న ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి రాజేష్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు, మరింత మెరుగైన చికిత్స కోసం ఎంపీ రవిచంద్ర ఆయన్ను హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రికి పంపించారు.

# రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

- ప్రజలకు పెండ్ర అంజయ్య పిలుపు



**కూసుమంచి, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి గారిని రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ తో గెలిపించేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య కోరారు. పది సంవత్సరాలు దేశాన్ని పాలించిన బీజేపీ తెలంగాణ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే దేశ ప్రజల కష్టాలు తీరుతాయని ఆయన తెలిపారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు %దీ=ా% పార్టీకి బుద్ధి చెప్పారని ఈ ఎన్నికల్లో బీజేపీని కూడా ఇంటికి సాగనంపుతారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఇప్పటికే కొన్ని నెరవేర్చిందన్నారు. ఆగస్టు లో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని ఆయన చెప్పారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేసి రామసహాయం రఘురాం రెడ్డి గారిని ఈవీయం నెంబర్ 3 పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఆయన కోరారు.

# ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం

- **మధిర సేవా సమితి వారిచే ప్రధమ ఇంటర్ విద్యార్థులకు సత్కారం**

33

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** మధిర సేవా సమితి సంస్థ ఆధ్వర్యంలో మధిరలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అధ్యక్షులు పల్లబోతుల ప్రసాదరావు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 466 మార్కులు సాధించిన పాగి శశాంక్ మరియు 466 మార్కులు సాధించిన మామిళ్ళపల్లి వర్ష లను శాలువాతో సత్కరించారు. ఇరువురు మధిర ప్రముఖ పాత్రికేయులు పాగి బాలస్వామి మరియు మామిళ్ళపల్లి కృష్ణ ప్రసాద్ లకు చెందిన విద్యార్థులు కావడం విశేషం. వీరిని మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పల్లబోతుల ప్రసాదరావు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ నైపుణ్యంతో వారు ఎంచుకున్న గోల్స్ సాధించడానికి ఎంతో కష్టపడుతున్నారని, దానికోసం వారి సాధన ఎంతో కఠిన తరంగా ఉంటుందని దాని వలన ఈ విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అత్యధిక మార్కులు







సాధించడం పెద్ద రికార్డు అన్నారు. అంతేకాక మధిర పట్టణానికి వీరు విద్యా కుసుమాలుగా ఉండటమే కాకుండా మిగతా విద్యార్థులకు ఆదర్శంగా ఉండటం సంతోషకరమన్నారు. మధిర సేవా సమితి సభ్యులు విద్యార్థుల మెరిట్ విధానాన్ని కొనియాడారు. ఈ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్ మువ్వా రామకృష్ణ, ఎర్ర లక్ష్మణరావు, మిరియాల కాశీ విశ్వేశ్వరరావు, వంగవీటి రాజశేఖర్, ఎన్ గోవింద్, కాజా శ్రీనివాసరావు వందనం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మంచి నీటికి సాగర్ జలాలు విడుదల చేయాలి



- **మాజీ ఎంపిపి బొంతు సమత**

**వైరా టౌన్, కెరటం న్యూస్:** మిషన్ భగీరథ మంచినీటి అవసరాలకు సాగర్ జలాలు హాఫ్ టిఎంసి వైరా రిజర్వాయర్ కు విడుదల చేయాలని మాజీ ఎంపిపి, సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు సమత డిమాండ్ చేశారు. ఆదివారం బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో రుద్రాక్షల నరిసింహాచారి అద్యక్షతన జరిగిన సిపిఎం సుందరయ్య నగర్ శాఖ సమావేశంలో సమత మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ, మండల పరిధిలో త్రాగు నీరు సరఫరా ఇబ్బందులు తొలిగించాలని అన్నారు, రోజు రోజుకు వైరా రిజర్వాయర్ నీటి మట్టం అడుగు అంటుతున్న సమయం లో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని సాగర్ జలాలు విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి మందడపు రామారావు, పట్టణ సినీయర్ నాయకులు కురుగుంట్ల శ్రీనివాసరావు, ఎస్ కె జమాల్, వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లకు డబ్బు పంపిణీపై తాండ్ర వినోద్ రావు ఆడియో లీక్ కలకలం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఓటర్లకు డబ్బు పంచుతూ వివిధ ప్రలోభాలకు గురిచేస్తున్న వైరి పక్షాల వారిని ఎదుర్కోవడం ఎలా? అన్న ప్రశ్న బీజేపీ నాయకులు, కార్యకర్తలను వేధిస్తోంది. మూడు నెలలుగా విస్తృత ప్రచారం చేస్తూ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను కవర్ చేసి కాషాయ జెండాను రెపరెపలాడించిన అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కు గత రెండు రోజులుగా వందలాది మంది కలుస్తూ ఖమ్మం జిల్లాలో కలుషితమైన ఒక వాతావరణం గురించి చెబుతున్నారు. మనమూ అంతో ఇంతో ఓటర్లకు ఇవ్వాల్సిన అవసరాన్ని వాళ్ళు ప్రస్తావిస్తున్నారు. మనం ధర్మానికే కట్టుబడి ఉంటామని, ఓటర్లను ప్రలోభపెట్టే ఏ పనీ చేయబోమని అయన స్పష్టం చేస్తున్నారు. ఈ క్రమంలో ఒక కార్యకర్త తన మిత్రుడితో ఛాలెంజ్ చేసి వినోద్ రావు తో తాను డబ్బు పంపిణీపై



జరిపిన సంభాషణను రికార్డు చేసాడు. అది సోషల్ మీడియాకు లీక్ చేశాడు. ఖమ్మం అభివృద్ధి కోసం అన్నీ వదులుకుని వచ్చిన తాను డబ్బు పంపిణీ వంటి అనైతిక పద్ధతికి పాల్పడబోనని, ప్రజల నమ్మకం, ఆశీర్వాదం తప్పక ఉంటుందని భావిస్తున్నామని, మనం ఈ ఎన్నికల్లో గెలవబోతున్నామని అందులో ఉంది. ఈ ఆడియో కలకలం సృష్టించడంతో దాని రికార్డింగ్, లీక్ పై ఆరా తీయాల్సిందిగా వినోద్ ప్రచార వ్యవహారాల బృందాన్ని ఆదేశించారు.